బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

నార్నూర్ బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

వాంకిడి చెక్‌పోస్టు వద్ద జాన్సన్ నాయక్‌ను అడ్డుకున్న పోలీసులు

నార్నూర్, నవంబర్ 26: కుమ్రం భీం(ఆసిఫాబాద్)జిల్లా వాంకిడి ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థిని శైలజ ఫుడ్‌పాయిజన్‌తో మృతి చెందిన నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారంతో మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను నార్నూర్ సీఐ రహీంపాషా ముందస్తు హౌస్ అరెస్టు చేసి నార్నూర్ పోలీస్‌స్టేషన్‌కు తరిలించారు. ఈ కార్యక్రమంలో నార్నూర్ సహకార సంఘం చైర్మన్ ఆడె సురేశ్, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసిం, పట్టణాధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్, ఎస్టీసెల్ అధ్యక్షుడు రాథోడ్ సుభాశ్, పట్టణ ఉపాధ్యక్షుడు రాథోడ్ శివాజీ, నాయకులు సుల్తాన్‌ఖాన్, షేక్ మాసుద్, జాడే దయనంద్ ఉన్నారు.

జాన్సన్ నాయక్‌ను అడ్డుకున్న పోలీసులు

ఖానాపూర్, నవంబర్ 26: అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన అశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ ఫుడ్ ఫాయిజన్‌తో మరణించగా మంగళవారం ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ భూక్యా జాన్సన్ నాయక్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్లారు. దీంతో వాంకిడి చెక్ పోస్టు వద్ద ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో గిరిజన విద్యార్థిని మృతి చెందడంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాణ్యతలేని భోజనం పెట్టడంతోపాటు ఆమెకు సకాలంలో మెరుగైన చికిత్స అందించకపోయారని మండిపడ్డారు. విద్యార్థిని కుటుంబానికి అండగా నిలువాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులున్నారు.

విద్యార్థి శైలజ కుటుంబానికి న్యాయం చేయాలి

తాంసి, నవంబర్ 26:వాంకిడి గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యార్థిని శైలజ ఫుడ్ పాయిజన్ కారణంగా సోమవారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మండల మాలీ సంఘం నాయకులు ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్ లక్ష్మికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఇక్కడ నాయకులు లింగన్న, అశోక్, రాజు, విలాస్ పాల్గొన్నారు.

ఆదివాసీ నాయకుల అరెస్టును ఖండిస్తున్నాం

నార్నూర్, నవంబర్26: కుమ్రం భీం జిల్లా వాంకిడి మండలంలోని గురుకుల పాఠశాలలో ఫుడ్‌పాయిజన్‌తో మృతి చెందిన శైలజ అంత్యక్రియలకు బయలుదేరిన ఆదివాసీ సంఘాల నాయకులు పెందోర్ పుష్పరాణి, తుకారాం, కోటేశ్వర్, విజయ్‌ను మంగళవారం పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆదివాసీ హక్కుల పోరాట సమితి(తుడుందెబ్బ)మండలాధ్యక్షుడు ఆడా శ్రీరామ్ పేర్కొన్నారు.

బాసర ఆలయ హుండీ లెక్కింపు

బాసర, నవంబరు 26 : బాసర సరస్వతీ అమ్మవారికి భక్తులు సమర్పించిన హుండి కానుకలను మంగళవారం లెక్కించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. 89రోజుల పాటు అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలు రూ.1,00,30,657(ఒక కోటి ముప్పైవేల ఆరువందల యాబై ఏడు), మి శ్రమ బంగారం 143గ్రాంలు, మిశ్రమ వెం డి 4కిలోల 250గ్రాములు, విదేశీ కరెన్సీ 14 7నోట్లు సమకూరినిట్లుగా తెలిపారు. లెక్కింపులో ఏఈవో సుదర్శన్, దేవస్థాన వైదిక, పరిపాలన సిబ్బంది, ఎస్‌బీఐ బ్యాంకు సిబ్బంది, బాసర ఏఎస్సై, పోలీసు సిబ్బంది, వాగ్దేవి సొసైటీ సబ్యులు, శ్రీవైల భ్రమరాంబికా సేవా సమితి, సభ్యులు పాల్గొన్నారు.

నిర్మల్ ఏఎస్పీగా ఉపేంద్రరెడ్డి

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్,26: నిర్మల్ ఏఎస్పీగా(అడ్మిన్) ఉపేంద్రరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర హోంశాఖ మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదివరకు ఏఎస్పీగా పనిచేసిన సూర్యనారాయణ స్థానంలో ఉపేంద్రరెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. కాగా కొన్ని రోజుల నుంచి వెయిటింగ్‌లో ఉన్న ఉపేంద్రరెడ్డి ఇదివరకు నిర్మల్ డీఎస్పీగా పని చేసిన అనుభవం ఉంది.

పాము కాటు బాధితుడికి పరామర్శ

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 26: సిరికొండ మండలంలోని రాజంపేట గ్రామానికి చెందిన పెందుర్ బండు పటేల్ జిల్లా కేంద్రంలోని రిమ్స్‌లో పాము కాటుకు గురై చికిత్స పొందుతున్నాడు. మంగళవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి రిమ్స్‌కు పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌లకు సూచించారు. వెంట ఇచ్చోడ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కె.జంగు, రాందాస్, పెందుర్ లక్ష్మణ్ రావ్ ఉన్నారు.

లాండ్రీ షాపులో అగ్నిప్రమాదం

భైంసా, నవంబర్, 26 : పట్టణంలోని పాత సినిమా టాకీస్ సమీపంలో గల డ్రై క్లీనింగ్ అండ్ లాండ్రీ షాపులో సోమవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం చోటుచేసుకోగా 350 కి పైగా దుస్తులు దగ్ధమయ్యాయి. అంతేగా కుండా ఫర్నిచర్, ఇతర సామగ్రి సైతం కాలిపోయింది. లాండ్రీ షాపు యజమాని అనిల్ ఘటన స్థలానికి చేరుకొని అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు.

ఎస్ఐలకు స్థాన చలనం

ఎదులాపురం/తాంసి, నవంబర్ 26 : ఆదిలాబాద్ జిల్లాలో పలువురు ఎస్ఐలకు స్థాన చలనం కల్పిస్తూ ఎస్పీ గౌస్ ఆలం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా సెలవులో ఉన్న దివ్యభారతిని బేల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా, బేల ఎస్ఐ రాధికను తాంసి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. తాంసి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ బీ శివరాంను సిరికొండకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

డీఎస్పీ జీవన్ రెడ్డికి పూల మొక్క అందజేస్తున్న ఎస్ఐ

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్‌పోర్ట్ పోయినది

నేను కొంచెపు గంగాధర్ తండ్రి సాయన్న, నివాసం: ఇ.నెం.4-401, వాసల్‌పాడ్, మం॥ భైంసా, జి॥ నిర్మల్, తెలంగాణ. నా యొక్క పాస్‌పోర్ట్ నెం. H8630650 తేది: 11-11-2024 రోజున వాసల్‌పాడ్ నుండి భైంసాకు బైక్ పై ప్రయాణించగా ఎక్కడో పడిపోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

Cell:9515904654

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

ఇథనాల్ పరిశ్రమ వద్దని ధర్నా

- పరిశ్రమను తరలించాలని జాతీయ రహదారిపై రాస్తారోకో
- రోడ్డుపై వంటావార్పు చేసి నిరసన తెలిపిన మహిళలు
- ఆర్డీవో వాహనాన్ని అడ్డుకున్న మహిళలు

నిర్మల్-భైంసా 61 జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న రైతులు, ప్రజలు

సామూహిక భోజనాలు చేస్తూ నిరసన తెలుపుతున్న మహిళలు

దిలావర్‌పూర్, నవంబర్ 26 : ఇథనాల్ పరిశ్రమ వద్దు.. వ్యవసాయమే ముద్దని నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని నాలుగు గ్రామాల రైతులు, యువకులు, చిన్నారులు, ప్రజలు కుటుంబ సమేతంగా ధర్నా నిర్వహించారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10 గంటలకు వరకు కూడా నిర్మల్-భైంసా 61వ జాతీయ రహదారిపై రాస్తారోకో కొనసాగిస్తున్నారు. ఇరువైపులా వాహనాలు నిలిచాయి. విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా పోలీసులు ధర్నా ప్రదేశానికి చెరుకున్నారు. పరిశ్రమను తరలిస్తామని హామీ ఇస్తేనే తాము రోడ్డుపై నుంచి వెళ్తామని భీష్మించుకు కూర్చున్నారు. విషయం తెలుసుకుని వచ్చిన నిర్మల్ ఆర్డీవో రత్నకల్యాణి ను రైతులు అడ్డుకున్నారు. వాహనం ముందు కూర్చొని నిరసన తెలిపారు. కలెక్టర్ వచ్చే వరకు మీరు వెళ్లేది లేదని రైతులు వాహనం ఎదుట కూర్చొన్నారు. రైతులకు నచ్చజెప్పడానికి నిర్మల్ ఆర్డీవో రత్నకల్యాణి, డీఎస్పీ గంగారెడ్డి ప్రయత్నం చేశారు. తమ వద్దకు కలెక్టర్ వచ్చి పరిశ్రమను తరలిస్తామని చెప్పాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయానికి పిలిచి తమకు(రైతులకు) కనీసం తాగునీరు కూడా ఇవ్వలేదని, తమని కలెక్టర్ అవమానపరిచారని, కలెక్టర్ వచ్చి పరిశ్రమ తరలిస్తామని లిఖిత పూర్వకంగా రాసి ఇస్తేనే ధర్నా విరమిస్తామని పేర్కొన్నారు. కాగా.. మహిళలు రోడ్డుపై వంటవార్పు చేసి సామూహిక భోజనాలు చేశారు. ఎన్నికలప్పుడే నాయకులకు మా ఊర్లు గుర్తుకొస్తాయని, మా నాయకులు కనబడడం లేదని ఫ్లెక్సీలు తయారు చేసి మహిళలు నిరసన తెలిపారు.

దిలావర్‌పూర్ వాసుల రాస్తారోకోతో ట్రాఫిక్ జామ్

కల్లూరు వద్ద భైంసా-నిర్మల్ జాతీయ రహదారిపై నిలిచిపోయిన వాహనాలు

కుంటాల, నవంబర్, 26 : ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా మంగళవారం దిలావర్‌పూర్ మండల ప్రజలు చేపట్టిన రాస్తారోకో చేపట్టారు. దీంతో కల్లూరు రహదారిపై కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ నిలిచిపోయింది. కుంటాల ఎస్ఐ భాస్కరాచారి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను దారి మళ్లించారు.

పాఠశాలలో నమూనా ఎన్నికలు

దస్తురాబాద్,నవంబర్26 : నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి విద్యార్థులకు నమూనా ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంఈవో,హెచ్ఎం టీ గంగాధర్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు నమూనా ఎన్నికల పోలింగ్ నిర్వహించి, ఎన్నికల విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లావణ్య, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోట వేణు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ జోగు రామన్న ఫ్లెక్సీకి పాలాభిషేకం

జైనథ్, నవంబర్ 26: ఆదిలాబాద్ జిల్లాలో నూతన మండలాల ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన సోనాల, సాత్నాల, భోరజ్ మండలాలను ఏర్పాటు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో నాయకులు సంబురాలు నిర్వహించారు. మండలాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల వాసులు ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలు దూరం కానున్నాయని, గత ప్రభుత్వ కృషే ఇందుకు కారణమని పేర్కొన్నారు. పటాకులు పేలుస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. జై బీఆర్ఎస్, జై జోగు రామన్న నినాదాలతో హోరెత్తించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, జోగు రామన్న ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. నూతన మండలాల ఏర్పాటుకు మాజీ మంత్రి జోగురామన్న విశేష కృషి చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు, మార్కెట్టి గోవర్ధన్, విజయ్ కుమార్, ఊశన్న, ప్రభాకర్, వేణుగోపాల్ యాదవ్, కుమ్ర రాజు, సోనేరావ్, భోజన్న, బట్టు సతీష్, అడపా తిరుపతి, పురుషోత్తం, సంతోష్, ఉగ్గెమ్ విఠల్, దేవన్న పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక

ఖానాపూర్ రూరల్, నవంబర్ 26 : ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలలో ఎం శివసాయి జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించగా, వివిధ విభాగాలలో రాజు, విష్ణు, ఎం. గౌతమ్, రాహుల్ రిషి, నిశిధవర్ధిని, సంహార, శ్రీనిధి వెండి పతకాలు పొందారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరేందర్, జాడీ శ్రీనివాస్. వెన్నం అంజయ్య, ధీప్తి, శోభారాణి, పీ. విజయ్‌కుమార్, కిషన్, ప్రసాద్ పాల్గొన్నారు.

శైలజ మృతిపై అనుమానాలు

- రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్

ఎదులాపురం, నవంబర్26: ఫుడ్ పాయిజన్‌తో గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థిని శైలజ మృతి అనుమానాలున్నాయని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థి యువజన సంఘం (టీవీవైఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్ అన్నారు. ఈమేరకు మంగళవారం దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్ మాట్లాడుతూ, గత 11నెలల్లో దాదాపు 43 నుంచి 50 మంది కిపైగా విద్యార్థులు మృతి చెందుతుంటే ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వంచిత్ బహుజన అఘాడి (వీబీఏ) రాష్ట్ర అధ్యక్షుడు పసుల రాజలింగం తదితరులున్నారు.

చికిత్స పొందుతున్న విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

నిర్మల్ చైన్‌గేట్/ఎదులాపురం, నవంబర్,26: వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ సచివాలయం నుంచి ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రెవెన్యూ, పౌరసరఫరాలు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ట్రైనీ కలెక్టర్ ఆభిగ్యాన్ మాలవీయ, సీఈఓ జితేందర్, సాయన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రిమ్స్ ఔషధ కేంద్రం సందర్శన

ఎదులాపురం, నవంబర్ 26 : టాస్క్ ఫోర్స్ మోడల్ అధికారి మంజునాథ్ రిమ్స్‌లోని ఔషధ కేంద్రాన్ని మంగళవారం రాత్రి పరిశీలించారు. మందుల నిల్వలపై ఆరా తీశారు. నకిలీ మందుల నివారణకు జిల్లాలోని అన్ని దవాఖానల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ డీఎంహెచ్‌వో నరేందర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ఉన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి

డీఈవో టీ ప్రణీతకు సమ్మె నోటీసు అందజేస్తున్న రాష్ట్ర అధికార ప్రతినిధి, ఉద్యోగులు

ఎదులాపురం, నవంబర్ 26: సమగ్ర శిక్షా ఉద్యోగులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని సంఘం నేత, రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఏవో, డీఈవోలకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చి పది నెలలు అవుతున్నా మాల నిలబెట్టుకోలేక పోవడం బాధాకరమన్నారు. వెంటనే పే స్కేల్‌లను అమలు చేయలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేజీబీవీ వర్కింగ్ ప్రెసిడెంట్ దీప్తి, ఎంఐఎస్ అధ్యక్షుడు ప్రకాశ్, జిల్లా నాయకులు పార్థసారథి, సీఆర్పీఏటీజీ అధ్యక్షుడు దేవదర్శన్, డీఈవో ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,రమేశ్, ఐఈఆర్పీ రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వ కృషి

- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

దస్తురాబాద్,నవంబర్26 : మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మహిళా సమాఖ్య భవనం గత ప్రభుత్వంలో నిధులు కేటాయించి పనులను ప్రారంభించారు. మున్యాలలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించారు. కార్యక్రమంలో పీడీ విజయలక్ష్మి, ఎంపీడీవో రమేశ్, ఏపీఎం గంగాధర్, ఏఈవో తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

పెంబి, నవంబర్ 26: నాగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు భూమిపూజ చేశారు. మందపల్లి గ్రామంలో నర్సరీ పనులను ప్రారంభించారు. ఇక్కడ డీఆర్డీవో విజయలక్ష్మి, ఎంపీడీవో రమాకాంత్, కాంగ్రెస్ నాయకులున్నారు.

ఉట్నూర్ రూరల్, నవంబర్ 26: అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం మండలంలోని సుద్దగూడ గ్రామం వద్ద నిర్మిస్తున్న వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అభివృద్ధి పనులను నాణ్యతతో నిర్మించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులున్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

జైనథ్, నవంబర్ 26 : ఆదిలాబాద్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని హశింపూర్ గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా రూ.20 లక్షలతో నిర్మించే గ్రామ సచివాలయం నిర్మాణ పనులకు అధికారులు, నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ టెక్నికల్ ప్రకాశ్, డీఈ కుందన్‌కుమార్, ఎంపీడీవో వెంకట్‌రావ్, ఏఈ హరీశ్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఎదులాపురం, నవంబర్ 26: డీఎల్ఎస్ ఏలో స్టెనో/టైపిస్ట్, రికార్డు అసిస్టెంట్ ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు డీఎల్ఎస్ఏ కే ప్రభాకర్ రావు, కార్యదర్శి బొనగిరి సౌజన్య సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తులను డిసెంబర్ 5 వరకు రిజిస్టర్ పోస్ట్, కొరియర్ ద్వారా పంపించాల్సి ఉంటుందన్నారు. స్టెనో(1) రికార్డు అసిస్టెంట్ (1) జనరల్ పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బేల, నవంబర్ 26 : సాంగ్వి గ్రామానికి చెందిన తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉయిక సంజీవ్ ఇటీవల మృతి చెందగా, మంగళవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇక్కడ ఇచ్చోడ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జంగు, నాయకులు రాందాస్, లక్ష్మణ్‌రావ్ ఉన్నారు.

నిబంధనలు పాటించాలి

ఎదులాపురం, నవంబర్ 26: జిల్లాలో ఉన్న డయాగ్నోస్టిక్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్ సూచించారు. మంగళవారం బస్టాండ్ సమీపంలోని త్రినేత్ర, టీఎన్జీవోస్ సమీపంలోని ఎస్వీ డయాగ్నోస్టిక్ సెంటర్లను ఆయన తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు.

ఉపాధి పనులతో విజయోత్సవాలు సిగ్గు చేటు

భైంసాటౌన్, నవంబర్26: కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జాతియ ఉపాధి హమి పథకం నిధులతో కాంగ్రెస్ ప్రభుత్వం తన ఏడాది పాలన విజయోత్సవాలను జరుపుకోవడం సిగ్గు చేటని ఎమ్మెల్యే రామారావు పటేల్ విమర్శించారు. కేంద్ర నిధులతో అమలవుతున్న ఉపాధిహామీ పనులను రాష్ట్ర ప్రభుత్వం తన పథకంగా ప్రచారం చేసుకుంటుందని ఆరోపించారు. ప్రజా విజయోత్సవంలో భాగంగా మండలంలోని వాటోలి గ్రామంలో నిర్వహించిన సభలో పాల్గొన్నారు. రూ.2 లక్షలోలతో పాఠశాలలో నిర్మాణం చేపట్టనున్న మరుగు దోడ్లు,రూ.2 లక్షలతో చేపట్టనున్న గ్రామీణ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

టీకాల కార్యక్రమం సమర్థంగా నిర్వహించాలి

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్,26: వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి రాజేందర్ అన్నారు. నిర్మల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశమందిరంలో మంగళవారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై ఒకరోజ్ వర్క్‌షాపు జరిగింది. నవంబర్ 21 నుంచి డిసెంబర్ 4 వరకు వాక్సిన్ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి నయనారెడ్డి, జోనల్ సర్వలెన్స్ మెడికల్ ఆఫీసర్స్ డా.అతుల్, డా.మురారి, సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ జ్యోత్స్న, డాక్టర్ డేవిడ్, జిల్లా మీడియా అధికారి రవిందర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

భర్త మిస్సింగ్: భార్య ఫిర్యాదు

ఎదులాపురం, నవంబర్ 26 : ఆదిలాబాద్ పట్టణంలోని బొక్కలగూడకు చెందిన షేక్ వహాబ్(23) సోమవారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లిన షేక్ వహాబ్ రాత్రి వరకు తిరిగి ఇంటికి రాలేదు. దీంతో మంగళవారం భార్య నిషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ సీఐ బీ సునీల్ కుమార్ తెలిపారు.

కాంగ్రెస్ హయాంలోనే విద్యార్థుల మరణాలు

నిర్మల్ అర్బన్, నవంబర్ 26 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచే వసతి గృహాల్లో విద్యార్థుల మరణాలు పెరిగిపోయాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గండ్రత్ రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ వచ్చిన పది నెలల్లోనే 48 మంది విద్యార్థులు మృతి చెందారని వాంకిడి ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న శైలజ ఫుడ్ పాయిజన్ కారణంగా మృతి చెందడం బాధాకరమన్నారు. విద్యార్థి మరణానికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

కానిస్టేబుళ్లకు ఘన సన్మానం

నార్నూర్, నవంబర్26: గాదిగూడ మండలం అర్జుని, రాంపూర్ గ్రామాల ఆత్రం అరవింద్ ఏఆర్, హెచ్‌కే జగదీష్ సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికై శిక్షణ పూర్తిచేసి స్వగ్రామానికి రాగా, ఆదివాసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో స్వాగతం పలికి సన్మానించారు. ఇక్కడ ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పెందోర్ దాదిరావు, మండలాధ్యక్షుడు మడావి చంద్రహరి,విద్యార్థి సంఘం మండల ప్రధాన కార్యదర్శి పెందోర్ సంతోష్, ఉపాధ్యక్షుడు పెందోర్ మధు, మరప గంగారాం, కోట్నాక్ శ్రీరామ్, మడావి భరత్, తానాజీ, రామారావు, తుకారాం, జగ్గేరావు గ్రామపెద్దలున్నారు.

ఆదివాసీ ఉద్యమ నాయకుడికి సన్మానం

నార్నూర్, నవంబర్ 26: ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పెందోర్ దాదిరావును నార్నూర్ జేఏసీ, తుడుందెబ్బ,సంక్షేమ పరిషత్ అనుబంధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కుమ్రం భీం కాంప్లెక్స్ భవన్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డైరెక్టర్ మడావి మాన్కు,తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు కనక ప్రభాకర్,తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు మెస్రం మాణిక్‌రావు,తుడుం దెబ్బ మండలాధ్యక్షుడు ఆడా శ్రీరామ్, సంక